పల్స్ పోలియో విజయవంతం


ఎమ్మెల్యే ఆరణి..

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంఆర్ పల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పోలియో చుక్కలను పిల్లలకి వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలియో రహిత రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వ కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పిచ్చాటూరు: నారాయణవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాలు, ఆర్టీసీ, రైల్వే స్టేషన్, టవర్ క్లాక్ సెంటర్లలో గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలం, పేరడం గ్రామ సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటేశులు ఆధ్వర్యంలో ఆదివారం పేరడం ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కల శిబిరాన్ని ప్రారంభించారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శివప్రియ ఆధ్వర్యంలో చింతలపాలెంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఎండి పుత్తూరులో నిర్వహించిన పల్స్ పోలియోలో సర్పంచ్ మోహన ప్రియ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. మేర్లపాక సర్పంచ్ గంగాధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పల్స్ పోలియో కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా, డిపిఎంఓ డాక్టర్ చైత్ర ప్రకాశ్ రెడ్డి ఆదివారం బుచ్చినాయుడు కండ్రిగ, కెవిబిపురం, వరదయ్యపాలెం మండలాలలో పర్యటించి నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాలను తనిఖీ చేశారు.

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: భాకరాపేట, చిన్నగొట్టిగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వంద శాతం పల్స్ పోలియో విజయవంతమైనట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సెల్వియా తెలిపారు.

ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, ఎ.రంగంపేట సచివాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, సిహెచ్ఓ డిఎస్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ సుధాకర్, మహిళా అధ్యక్షురాలు ఉషారాణి, బుచ్చినాయుడు కండ్రిగ ఉపసర్పంచ్ రాజా, సమన్వయ కమిటీ చైర్మన్ ముని సుబ్బయ్యలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ప్రజాశక్తి - రామచంద్రపురం: పల్స్ పోలియో కార్యక్రమం, వైద్య ఆరోగ్య, అంగన్వాడి సిబ్బంది ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతమైందని ఎంపీడీవో పులిరాం సింగ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కమ్మపల్లి, కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కేంద్రాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో పల్స్ పోలియో 94.8 శాతం పూర్తయిందని వైద్యాధికారులు తేజేశ్వరి, ప్రకాష్ రెడ్డిలు తెలిపారు.

ప్రజాశక్తి - ఓజిలి: తిరుపతి జిల్లా, ఓజిలి మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురుగొండ సొసైటీ చైర్మన్ డాక్టర్ దారా అంకయ్య, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసరెడ్డి, సురేష్ రాజు, ఈశ్వర రాజు, పాల్గొని చిన్నారులకి పోలియో చుక్కలు వేశారు.

ప్రజాశక్తి - రేణిగుంట : రేణిగుంట పంచాయతీ కార్యాలయం సమీపంలోని పల్స్ పోలియో కేంద్రంలో ఆదివారం చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నియోజకవర్గం వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రెండు పోలియో చుక్కలతో సమాజం నుంచి పోలియో మహమ్మారిని తరిమేద్దామని వైద్య సిబ్బంది పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలంలోని ఇనగలూరులో ఎంపీహెచ్ఏ మధుబాబు, ఏఎన్ఎం జ్యోతి సమక్షంలో ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

ఉపాధ్యాయులు సామాజిక చైతన్యంతో..

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి -సూళ్లూరుపేట: విద్యా రంగంలో వస్తున్న నూతన ధోరణులు, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో విద్యారంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దీన్ని గమనించి ప్రభుత్వ విద్యా రంగం పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రమణ్యం కోరారు. ఆదివారం సూళ్లూరుపేట, సత్య సాయి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్ అధ్యక్షతన యూటీయఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలను ఆరు రకాలుగా విభజించి అనేక ప్రయోగాలు చేశారని విమర్శించారు. ఆరోజు ఈ విధానాన్ని వ్యతిరేకించిన ఇప్పటి ప్రభుత్వం, అధికారంలోకి రాగానే 9 రకాలుగా పాఠశాలలుగా విభజించి విద్యావ్యవస్థలో నూతన పరిణామాలకు దారి తీసిందని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో పాటు అనేక పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం అనేక రకాల పథకాలను ప్రవేశపెడుతూ, ప్రభుత్వ విద్యా రంగం మీద ప్రయోగం చేస్తోందని, దీని పర్యవసానంగా వేలాది ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా తయారయ్యాయని, వాటిని వేరొక పోస్టుకు తరలించే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. యూటీయఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి మాట్లాడుతూ ఒకపక్క విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రతిపాదిస్తూనే, మరో పక్క అనేక కార్యక్రమాల అమలు పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడం తగదని తెలిపారు. ఉపాధ్యాయులను భోధనకే పరిమితం చేయాలని ఉద్యమించే స్థాయికి పరిస్థితులు దిగజారాయని, ప్రభుత్వం ఆలోచించి దీనిని సరిదిద్దాలని ఆయన కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, ఒక ప్రత్యేక చొరవ తీసుకొని ఇప్పటివరకు ఉన్న బకాయిలను పూర్తిగా చెల్లిస్తే, భవిష్యత్తులో బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించే అవకాశం వస్తుందని తెలిపారు. 2023 నుండి అందించాల్సిన పిఆర్సికి సంబంధించి ఎలాంటి పురోగతి లేదని, వెంటనే పిఆర్సి కమిటీని నియమించాలని, అంతవరకూ మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరారు. మరో రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులు అందరూ టెట్ పాస్ అవ్వాలని పేర్కొనడం సమంజసంగా లేదని, ఆంధ్రప్రదేశ్లో ఉపాధ్యాయులు అందరూ డీఎస్సీ పేరుతో ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలలో పాసై ఉద్యోగంలో చేరారని, అలాంటి వారు మరలా ఇప్పుడు టెట్ రాయాలనడం సరికాదని, దీన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సౌహార్ద్ర సందేశం ఇచ్చిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక, నేపథ్యం కలిగిన భారత దేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం చరిత్రకు సంబంధించిన అనేక అంశాలను వక్రీకరిస్తోందని, విద్యార్థులకు సిలబస్‌తో సంబంధం లేని విషయాలను పాఠ్యపుస్తకాలలో చొప్పించి, వారిని శాస్త్రీయతతో కాకుండా మూఢనమ్మకాల వైపు మళ్ళిస్తోందని, ఈ విధానాలను విడనాడాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయులకు నిరంతరం సేవ చేయడంతో పాటు, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి, పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందని, ఈ రాష్ట్రంలో చదువుతున్న పేద పిల్లలకు తక్కువ ఖర్చుతో 10వ తరగతి మాదిరి ప్రశ్న పత్రాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రెడ్డప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిర్మల, జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, సహాధ్యక్షులు కుమారస్వామి, గీతమ్మ, కోశాధికారి మోహన్ బాబు, స్థానిక జిల్లా కార్యదర్శి కావూరి ప్రభాకర్, యూటీయఫ్ జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా నాయకులు వివిధ మండలాల నుండి విచ్చేసిన కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

తిరుమల కొండలకు మరో మణిహారం

- శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనం
- రూ.4.25 కోట్లతో 3.90 ఎకరాల్లో ఏర్పాటుకు టీటీడీ ఆమోదం

ప్రజాశక్తి - తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండలకు మరో మణిహారం చేరనుంది. భారతీయ సాంప్రదాయ వైద్యానికి ప్రాణం పోసే ఔషధ మొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో టీటీడీ రూ.4.25 కోట్లతో దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు జీవనాడిగా దివ్య ఔషధ వనం అభివృద్ధి

సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు నిలయంగా ఉన్న శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేసేందుకు టీటీడీ సంకల్పించింది. ఔషధ మొక్కలను సంరక్షిస్తూ, ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. తద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణ భారతదేశంలోనే ఈ తరహాలో రూపొందనున్న ఈ ఔషధ వనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

భక్తి - విజ్ఞానం - ప్రకృతి సమ్మేళనం

టీటీడీ ఏర్పాటు చేయనున్న దివ్య ఔషధ వనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, పవిత్ర వనం, ప్రసాద వనం, పూజా ద్రవ్య వనం, జీవరాశి వనం, కల్పవృక్ష ధామం, ఔషధ కుండ్, మూలికా వనం, విశిష్ట వృక్ష వనం, ఔషధ మొక్కలు వంటి అనేక రకాల విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ఇవి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించడమే కాకుండా, ఔషధ విజ్ఞానం, ప్రకృతిపై అవగాహనను పెంపొందించనున్నాయి.

రూ.4.25 కోట్లతో 3.90 ఎకరాల్లో ఏర్పాటు

తిరుమలలోని జీఎన్సీ టోల్ గేట్‌కు సమీపంలో దిగువ, ఎగువ ఘాట్ రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో ఈ దివ్య ఔషధ వనం అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించి మొక్కలను పెంచి, భక్తుల సందర్శనకు వీలుగా పార్కింగ్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో ఔషధ వనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.4.25 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు టీటీడీ ఆమోదం తెలిపింది.

ఎనర్జీ ఎగ్జిబిషన్‌లో మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి - తిరుపతి : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఎపిఎస్పీడిసిఎల్ ఆధ్వర్యంలో తిరుపతి, ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌కు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరయ్యారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించారు. పీఎం సూర్యఘర్, కుసుమ్, స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టును మంత్రి అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. కొత్త ఆవిష్కరణలను, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఇన్నోవేషన్ హబ్‌ను తీసుకొచ్చామని తెలిపారు. పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాలకు మరింత ప్రాచుర్యం కల్పించాలని సూచించారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పుత్తూరు పట్టణ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో డిసెంబర్ 31నుండి జరుగనున్న ఈ మహాసభలో కార్మిక, కర్షక సమస్యలపై చర్చించనున్నామని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ కార్మికులకు భద్రత కల్పించాలని వివిధ డిమాండ్ల సాధనకు ప్రణాళికలు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముని కుమారి, విజయ్ కుమారి, ప్రమీల, హైమావతి, లక్ష్మి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టంలో మార్పులు వద్దు

ప్రజాశక్తి - నాగలాపురం: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం మార్పులు మహాత్మా గాంధీ పేరు తొలగించి , జీరామ్ జి పేరుతో కొత్త పథకం తీసుకొస్తూ వ్యవసాయ కూలీల కడుపు కొట్టుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు మురుగేష్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ మేధావులు, ఉద్యోగస్తులు, కూలీలు ఈ మార్పును ఖండించాలని, పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ చట్టం నకలు బిల్లును దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు సంగీత, కార్యదర్శి ప్రమీల, సభ్యులు నవీన, సెంబగం, మునెమ్మ, భారతి, రధి, సరళ, దక్షిణామూర్తి, బాలాజీ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాయే లక్ష్యం

సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా తిరుపతిలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్‌లో ఏపీఎస్పీడీసీఎల్ ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఎగ్జిబిషన్‌లోని ప్రతి స్టాల్‌ను సందర్శిస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు మరింత నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లోని ప్రతి స్టాల్‌ను అద్భుతంగా ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వక్తృత్వపు, స్టాల్స్ ఏర్పాటు పోటీల్లో విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు.

వాట్సాప్ వినియోగదారులకు హెచ్చరిక

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సూచనల మేరకు, తిరుపతి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా వాట్సాప్ వినియోగదారులకు, ఇటీవల సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. వాట్సాప్‌లో "హాయ్ .. మీ ఫోటో చూశారా?", "ఇది నువ్వేనా?" అంటూ వచ్చే ఏవైనా సందేశాలు అవి మనకు తెలిసిన వ్యక్తుల పేరు, ఫోటో (డీపీ)తో వచ్చినప్పటికీ, ఏ పరిస్థితుల్లోనూ లింక్‌పై క్లిక్ చేయరాదని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. సాధారణంగా పరిచయం ఉన్న వారి పేరు, ప్రొఫైల్ ఫోటో కనిపించడంతో నమ్మేసే మనస్తత్వాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ తరహా సందేశాల్లో ఉన్న లింకులు "ఘోస్ట్ పేయిరింగ్" (ఘోస్ట్ పైరింగ్) సైబర్ స్కామ్‌కు సంబంధించినవని హెచ్చరించారు. ఈ సైబర్ మోసం ఎలా జరుగుతుందో వివరించారు. లింక్‌పై క్లిక్ చేస్తే నకిలీ వాట్సాప్ వెబ్ లాగిన్ పేజీ ఓపెన్ అవుతుంది. అందులో వివరాలు ఎంటర్ చేస్తే వాట్సాప్ అకౌంట్ పూర్తిగా హ్యాకర్ల నియంత్రణలోకి వెళ్లిపోతుంది. అనంతరం హ్యాకర్లు బాధితుడి పేరుతో ఇతరులకు మెసేజ్‌లు పంపుతూ డబ్బు డిమాండ్ చేయడం, మోసాలకు పాల్పడడం జరుగుతుంది. అకౌంట్ హ్యాక్ అయినట్టు అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్లతో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

"కరెంటోళ్ళ జనబాట"కు ఎపిఎస్పిడిసిఎల్ శ్రీకారం

- నేడు ప్రారంభించనున్న ఇంధన శాఖ మంత్రి
- ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్) మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. సంస్థలో ఇటీవల 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనతికాలంలోనే మరో వినూత్న కార్యక్రమం "కరెంటోళ్ళ జనబాట"ను ప్రారంభించేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, కృష్ణాపురం గ్రామంలో ఈనెల 22వతేదీన రాష్ట్ర ఇంధన శాఖా మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది వినియోగదారులతో మమేకమై, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా, ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ, అక్కడి విద్యుత్ సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ఆయా గ్రామాల్లో 11కెవి లైన్లు, ఎల్ లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్లను తనిఖీ చేస్తారు. లైన్లపై చెట్ల కొమ్మలు తగిలే ప్రాంతాల్లో కొమ్మల తొలగింపు, కూలిపోయే స్థితిలోవున్న విద్యుత్ స్తంభాల మార్పు, వ్రేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం తదితర చర్యల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం వుంటుంది. అంతే కాకుండా క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు కూడా ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

మొగరాల సబ్-స్టేషన్ ప్రారంభం

తిరుపతి జిల్లా, పాకాల మండలం, మొగరాల గ్రామంలో రూ.4.50 కోట్ల వ్యయంతో ఎపిఎస్పిడిసిఎల్ నిర్మించిన 33/11కెవి సబ్-స్టేషన్‌ను ఈనెల 22వతేదీన రాష్ట్ర ఇంధనశాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్నారు. ఈ

సబ్-స్టేషన్ ద్వారా మొగరాల పరిసర గ్రామాల్లో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు అవకాశం ఏర్పడింది.

కారుణ్య నియామకాల ద్వారా 50 మందికి ఉద్యోగాలు

ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ, మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన 50 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారు. ఈనెల 22వతేదీన ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఇంధన శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా వారికి నియామక పత్రాలను అందజేయనున్నారు.

పల్లె పండుగ 2.0తో జిల్లాలో మరింత అభివృద్ధి

- గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా రోడ్ల నిర్మాణాలు
- ప్రజాశక్తి ఇంటర్వ్యూలో డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లా పరిధిలోని మండల పరిధిలోని గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలకి వినియోగంలోకి తీసుకొచ్చినట్లు డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. పల్లె పండుగ 1.0లో జిల్లావ్యాప్తంగా సీసీ రోడ్లు, అనిమల్ షెల్టర్లు, ఫామ్ పాండ్స్, పచ్చదనం పెంపు కోసం, భూగర్భజలాల పెంపు కోసం అనేక కార్యక్రమాలను చేసి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడమే కాక, ఉపాధి హామీ కూలీలకు ఉపాధి అవకాశాలను కల్పించామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లాలో పల్లె పండుగ 2.0లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ మార్గనిర్దేశకాలపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న వివిధ కార్యక్రమాలను ప్రజాశక్తి నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ వివరించారు.

ప్రజాశక్తి: ఇప్పటివరకు తిరుపతి జిల్లా పరిధిలో 2.0లో అనిమల్ షెల్టర్లు ఎన్ని మంజూరు చేశారు?

ప్రాజెక్టు డైరెక్టర్: తిరుపతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు పల్లె పండుగ 2.0లో 1370 అనిమల్ షెల్టర్లు నిర్మించడానికి ఇప్పటికే అనుమతులు ఇచ్చాము. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్లో గోవుల సంరక్షణ కోసం ఈ సెంటర్లను ఎక్కువగా ఇవ్వడం జరిగింది. ప్రజలు అనిమల్ షెల్టర్లు కావాలని వెనుకల రూపంలో కోరుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి ఈ ఆవశ్యకతను తెలపడం జరిగింది.

ప్రజాశక్తి: పల్లె పండుగ ద్వారా జిల్లా పరిధిలో 2.0లో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని కిలోమీటర్ల రోడ్లను నిర్మించనున్నారు?

ప్రాజెక్టు డైరెక్టర్: పల్లె పండుగలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలో ఇప్పటివరకు 150 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చాము. ఇప్పుడు 2.0లో మరో 50 కిలోమీటర్లు రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఇందులో సిసి రోడ్లు, బీటీ రోడ్లు నిర్మించనున్నాం. గ్రామాల్లోని ప్రధాన దారుల నుండి స్మశాన వాటికలకు వెళ్లడానికి ఇబ్బంది ఉంటే, అటువంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న గ్రామాలలో స్మశాన వాటికకు వెళ్లడానికి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ ఆదేశించారు. దీంతో దహన సంస్కారాది కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు లేకుండా ఆయా గ్రామాల ప్రాంతాల్లో స్మశానవాటికలకు వెళ్లడానికి మార్గాలను నిర్మిస్తున్నాం.

ప్రజాశక్తి: ఉపాధి హామీ ద్వారా పనులు చేసిన వారికి చెల్లింపులలో జాప్యం జరుగుతోంది. జాప్యానికి గల కారణాలు, ఉపాధి కూలీలకు చెల్లించవలసిన బకాయిలు ఎప్పటిలాగా చెల్లించే అవకాశం ఉంది?

ప్రాజెక్టు డైరెక్టర్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం నుండి విధులు రావాల్సి ఉంది. చాలా కాలంగా ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మార్పులు చేస్తూ కొత్త పేరుతో కొన్ని మార్పులు చేసి తిరిగి అమల్లోకి తీసుకురావడానికి పార్లమెంటులో బిల్లును పెట్టడం జరిగింది. త్వరలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాగానే లబ్ధిదారుల ఖాతాలలోకి నేరుగా జమ చేయబడతాయి.

ప్రజాశక్తి: పల్లె పండుగ ద్వారా ఫామ్ పాండ్స్ ఎన్నింటికి నిర్మాణ అనుమతులు ఇచ్చారు?

ప్రాజెక్టు డైరెక్టర్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లాలోని రైతులకు ఎంతో ఉపయోగమైన ఫామ్ పాండ్స్ నిర్మాణాలకు పల్లె పండుగ మొదటి దశలో మంచి ఫలితాలు వచ్చాయి. దీంతో పల్లె పండుగ 2.0లో దాదాపుగా 3 వేల ఫామ్ పాండ్స్ జిల్లా వ్యాప్తంగా నిర్మించాలని నిర్ణయించాం. రైతులు



కూడా వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఫామ్ పాండ్స్ నిర్మాణాలకు మక్కువ చూపుతున్నారు. ప్రభుత్వం నిర్దేశకం మేరకు రైతులకు ఉపయోగార్థమైన పనులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా నిర్వహిస్తున్నాం. అలానే తిరుపతి నగర చుట్టుపక్కల ఉన్న ఐదు చెరువులను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. చెరువుల కట్టను బలోపేతం చేస్తూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఎలా సౌకర్యాలను కల్పించనున్నాం.

బాధితులను ఆదుకోవడంలో ముందుంటాం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: బాధితులను ఆదుకోవడంలో తాము, తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఆదివారం, నారాయణవనం ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 12 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.11,83,290 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. నారాయణవనం మండలం గిరిబాబు (కాశ్మీట్ట) రూ. 30,786, ఉష (కాశ్మీట్ట) రూ.45,700, కుమార్ (నారాయణవనం టౌన్) రూ1,14,940 శ్రీనివాసులు (నారాయణవనం టౌన్) రూ.43,184, తల్లవేడు సుబ్రహ్మణ్యం రూ.21,986, పిచ్చాటూరు మండలం ఎన్. శివయ్య (గోవర్ధనగిరి) రూ.4,70,000, సుశీల (ముడియూరు) రూ.1,25,000, పి. నాగేశ్వరరావు (వెంగళ్తూరు) రూ. 59,986, అరుణ్ కుమార్ (రామగిరి) రూ.1,18,450, కె.వి.బి. పురం మండలం భరతి రూ.41,112, నాగలాపురం మండలం గుమ్మా శరవణ (సురుటుపల్లి) రూ.78,814, వరదయ్యపాలెం మండలం అరవింద్ తేరువ రూ.33,332 విలువైన చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, నారాయణవనం, పిచ్చాటూరు, కె.వి.బి.పురం, వరదయ్యపాలెం మండలాలకు చెందిన బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐల బదిలీలు

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు పోలీసు ఎస్ఐగా పనిచేస్తున్న రామస్వామి, తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. తిరుపతి సిసిఎస్ నుంచి సాయినాథ్ చౌదరి సత్యవేడు ఎస్సైగా నియమితులయ్యారు. కెవీబీ పురం ఎస్ఐగా తలారి ఓబయ్య నియమితులయ్యారు. తిరుపతి డిసిఆర్బి నుంచి బదిలీపై కెవిబి పురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఓబయ్య నియమితులు కావడం జరిగింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం.

పనబాకకు ఘన సన్మానం

ప్రజాశక్తి - నాయుడుపేట: తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలుగా నియమితులైన పనబాక లక్ష్మీని నాయుడుపేట టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి ఆమె వచ్చిన సందర్భంగా నాయుడుపేట టడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, టీడీపీ జిల్లా కార్యదర్శి బిరదవాడ నారాయణ, ఆళ్ల రాజారెడ్డి, నాయుడుపేట పట్టణ టీడీపీ కార్యదర్శి మల్లాం రవికుమార్, తెలుగు యువత నాయకులు మిడత సూరిబాబు, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, తుపాకుల చెంగయ్య తదితర నాయకులు ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి రవికుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి - నాయుడుపేట: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను నాయుడుపేట టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన మంత్రిని టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, కందల కృష్ణారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవి రాజు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విశాఖపట్నంలో జరిగిన 34వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ మీటింగులో డాక్టర్ పి. రవిరాజు 2026 సంవత్సరానికి వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులుగా పదవీ భాద్యతలు చేపట్టి, ప్రమాణ స్వీకారం చేసారు. వీరితో బాటు ఇంటర్నేషనల్ సెక్రటరీగా కోనేటి రవిరాజు, ఇంటర్నేషనల్ ట్రెజరర్‌గా చల్లా మునిఇక్రృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వాకర్స్ ప్రతినిధులు, సుభాషిణి హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీధర్ రాజు, పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎల్. మూర్తి, ట్రెజరర్ గుణశేఖర్ రెడ్డి, సభ్యులు మురగా రెడ్డి, వెంకటరమణ, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జావెద్‌కు సత్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గోవాలో జరిగిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన శ్రీకాళహస్తి మున్సిపల్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి జావెద్‌ను మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ ఆదివారం ఘనంగా సత్కరించారు. ఓవైపు ఉద్యోగం చేస్తూనే మరోవైపు వాటి బిల్డింగ్ పై ఉన్న మక్కువతో నిత్యం సాధన చేయడం జావెద్ పట్టుదలకు నిదర్శనమని కమిషనర్ కొనియాడారు. శ్రీకాళహస్తి ఖ్యాతిని జాతీయస్థాయిలో చాటినందుకు జావెద్ ను అభినందించారు. పలువురు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన షణ్ముగం రెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబును, నూతనంగా చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షులుగా ఎంపికైన చెక్కుడు కుప్పం షణ్ముగం రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధికి నాయకులతో, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని తెలిపారు.

తాళ్లూరిని కలిసిన చక్రధర్



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్‌ను ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల వెంకన్న దర్శనార్థం రామ్ తిరుపతికి రాగా చక్రధర్ ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గూడూరు పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బనిగిసాహెబ్ పేట ప్రాంతంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సనత్ నగర్ పార్టీ కార్యాలయంలో జగన్ జన్మదినం సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల భవనంలో జడ్పీటీసీ సభ్యురాలు యామిని, పార్టీ నాయకులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి అధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, బత్తిని విజయకుమార్, మేరిగ రేవంత్‌లు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - నాయుడుపేట: జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. రక్త దాతలనుద్దేశించి మాట్లాడుతూ జగన్‌పై అభిమానంతో ఇంతమంది రక్తదానం చేయడం ఆనందంగా ఉందని సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు, సూళ్లూరుపేట వైయస్సార్సీపి సమన్వయకర్త కిలివేటి సంజీవయ్యలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, ఎంపీపీ కోరగొండ ధనలక్ష్మి తదితరు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఢిల్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు జగన్మోహన్ రెడ్డి సీఎంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు.

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వేడుకలను స్థానిక వైసిపి

క్యాడర్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు చిలమంద మునికృష్ణయ్య, ప్రళయకావేరి నారాయణరెడ్డి, గుండ్రాజు శివశంకర్ రాజు, రమేష్, లక్ష్మయ్య, బత్తల గోపి, బైరెడ్డి రమేష్, రాంబాబు, రుద్ర గోపి, ప్రసాద్ బాబు, చిట్టి, వంశీ, దయాకర్ ప్రజలు పాల్గొన్నారు. న శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రక్తదానం చేశారు.

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వెంకటగిరిలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరం నిర్వహించిన కేక్ కటింగ్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్ఇసి సభ్యుడు పాప కన్ను మధు రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలంలోని గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాకాడు, అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు వైసీపీ నాయకులు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి ఆధ్వర్యంలో వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నాయకులు అభిమానులు భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వాకాటి రవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలంలోని పలు గ్రామాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. యండి పుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల వైసీపీ ఇంచార్జ్ కిషోర్ రెడ్డి, కూనాటి రమణ యాదవ్, నల్ల పాలెం శివయ్య తదితరులు పాల్గొన్నారు. పాతవిరాపురంలో మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. పాత గుంట గురవారెడ్డి, రెడ్డివారి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా, సత్యవేడు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్ అధ్యక్షతన ఆదివారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కే.మణి నాయుడు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుచ్చినాయుడు కండ్రిగలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - సత్యవేడు: వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నూకతోటి రాజేష్ జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఏవీఎం బాలాజీ రెడ్డి, బిరేంద్ర వర్మ, బుజ్జిరెడ్డి, బెల్ట్ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రామచంద్రపురం: మండలంలోని సి రామాపురం, అక్షయ క్షేత్రంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. అక్షయ క్షేత్రంలోని 120 మంది ప్రత్యేక ప్రతిభావంతులకు బ్రెడ్‌లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. జగన్ జన్మదిన వేడుకలను చుట్టుగుంట రామాపురం, సొరకాయల పాలెం గ్రామాలలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.

పుట్టగొడుగుల సాగు మహిళలకు లాభదాయకం

■ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: పుట్టగొడుగులతో మహిళలు మంచి ఆదాయాన్ని పొందవచ్చని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి తెలిపారు. ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో, జెసిఐ ఒడిసి, పద్మావతి మహిళా సంఘం సహకారంతో సంచిత ప్రాజెక్టు పేరుతో శెట్టిపల్లి వద్ద శబరి మహిళా వృద్ధాశ్రమంలో మహిళా సభ్యులకు శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెవి చౌదరి మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో పుట్టగొడుగులను వినియోగిస్తున్నారని, ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రజిత రెడ్డి మాట్లాడుతూ పుట్టగొడుగులు అనేక రకాలు ఉన్నాయని తాము ఆయిస్టర్ రకం పుట్టగొడుగులు గురించి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం 21 రోజులు పాటు మహిళలకు అందిస్తామని, ఆ తర్వాత వారు పుట్టగొడుగులు పెంపకం చేసుకొని వాటిని వ్యాపారం ఎలా చేయాలో ఈ శిక్షణ తరగతులు నేర్పిస్తామన్నారు. ఈ శిక్షణకు అమరావతి నుంచి అగ్రికల్చర్ సీనియర్ శాస్త్రవేత్త ఎం రవీంద్రారెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెసిఐ తిరుపతి అధ్యక్షులు ముని లక్ష్మి తో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

గుండ్రాతి సాయి గీతం గౌడ్‌కు సన్మానం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: యుపిఎస్‌సి 2025 ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసస్ పరీక్షలో 14 వ ర్యాంక్ సాధించిన గుండ్రాతి సాయి గీతం గౌడ్‌ను, యార్లపల్లి గోపి గౌడ్, దుండిపాటి కుమార్ స్వామి గౌడల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ సాయి గీతం గౌడ్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో చేస్తున్న ఉద్యోగాన్ని వదులుకుని, ఐఈఎస్‌లో మంచి ర్యాంక్ సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో, కంభం లోకనాథం, కృష్ణమూర్తి, చింతమాని ఆనంద్, చింతమాని రాజమోహన్, చింతమాని మల్లికార్జున, రెడ్డిముని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టానికి తూట్లు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: ఈనెల 18న కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని(ఎంజి -నరేగా) సవరిస్తూ పార్లమెంట్లో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) వీబీ-జి రాంజీ పేరుతో చట్టం చేసిందని ఈ చట్టం అమల్లోకి వస్తే ఉపాధి హామీ నీరుగారుతుందని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య విమర్శించారు. ఆదివారం ఉదయం స్థానిక పల్లె వీధిలోని కాళహస్తి శేషయ్య స్మారక భవనంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కరువు పని కల్పించమని డిమాండ్ చేస్తే 15 రోజుల్లో పని కల్పించే వెసులుబాటు ఉన్నదని, అలా కల్పించని ఎడల నిరుద్యోగ భృతి డిమాండ్ చేసే సౌకర్యం ఉండగా కొత్తగా తెచ్చిన చట్టంలో అవి తొలగించారని, పని హక్కుని డిమాండ్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని పనిహక్కుని పథకంగా కుదించారని విమర్శించారు. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ గతంలో కేంద్రం 90 శాతం నిధులు మంజూరు చేస్తే రాష్ట్రాలు కేవలం 10 శాతమే ఖర్చు భరించాయని, ఇప్పుడు 40 శాతం రాష్ట్రాలు భరించుకోవాలన్న షరతు పెట్టడంతో రాష్ట్రాలపై ఆర్థిక భారం పడి ఉపాధి హామీని నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మహాత్మా గాంధీ పేరుని తొలగించడమే గాక కేంద్రం ఉపాధి పనికి కేటాయించే నిధుల్లో కూడా కోత పెట్టిందన్నారు. ఏ రాష్ట్రాలలో అమలు చేయాలన్న నిర్ణయం కేంద్రం చేతిలో ఉంచుకోవడంతో రాష్ట్రాల అధికారాలను కత్తిరించిందన్నారు. 125 రోజుల పని దినాలను కల్పిస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో పూర్తిగా పనిని అమలు చేయకుండా ఎగ్గొట్టే పరిస్థితి తలెత్తుతుందన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు డిసెంబర్ 23న వెంకటగిరి నియోజకవర్గ కేంద్రంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గంగలపూడి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు పి. పెంచలయ్య, జి.తిరుపాలు పాల్గొన్నారు.

సత్యవేడును రెవెన్యూ డివిజన్ కేంద్రం చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి - సత్యవేడు: నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడును రెవెన్యూ డివిజనల్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సత్యవేడు పార్టీ కార్యాలయంలో దాసరి జనార్ధన్ సిపిఎం పార్టీ నేత అరుణాచలంతో కలసి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం సత్యవేడును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం జిల్లాల విభజన రెవెన్యూ డివిజన్ల విభజన అస్తవ్యస్తంగా చేసి ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి గురి చేసిందని విమర్శించారు. నియోజకవర్గం మొత్తం ఒకే రెవెన్యూ డివిజన్లో ఉండాలన్న సూత్రాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఉన్న భూ సమస్యలను, ఇతర సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి రెండు రెవిన్యూ డివిజన్ల పరిధిలోకి వెళ్లాల్సి వస్తుందని అసహన వ్యక్తం చేశారు. అధికారులకు, రాజకీయ నాయకులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు సత్యవేడును రెవెన్యూడివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జనార్ధన్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు భాస్కర్ నాగరాజు ముని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్ఎస్ఏ డివిజన్ యూనిట్ ఎన్నిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ శ్రీకాళహస్తి డివిజన్ యూనిట్ ను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రేణిగుంట డిటి శ్యాం ప్రసాద్, సహాధ్యక్షులుగా ఏర్పేడు తహశీల్దార్ భార్గవి, ఉపాధ్యక్షులుగా ఏర్పేడు డీటీ ప్రేమ సాయి శ్రీనివాస్, నారాయణవనం తహశీల్దార్ రోజా రాణి, నాగలాపురం డిటి చంద్రబాబు, కార్యదర్శిగా శ్రీకాళహస్తి డిటి ప్రేమ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరి కొంతమంది కార్యవర్గాన్ని ఎన్నుకొని రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు.

జంక్ ఫుడ్స్ గుండెకు హాని చేస్తాయి : డాక్టర్ యుగంధర్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: యువత అధికంగా జంక్ ఫుడ్‌కు అలవాటపడుతుందని ఇది గుండెకు హాని చేస్తుందని ప్రముఖ గుండె, బీపీ వైద్య నిపుణులు, సిటీ సర్జన్ డాక్టర్ బచ్చు యుగంధర్ తెలిపారు. స్థానిక గోవిందరాజు స్వామి గుడి దక్షిణమాడ వీధిలోని శ్రీ వెంకటసాయి హృదయాలయ (గుండె జబ్బుల హాస్పిటల్)లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. నేటి యువత రుచి కోసం బర్గర్, పిజ్జా, మోమోస్‌లతో కూడిన ఆహారం జంక్ ఫుడ్‌లు అధికంగా తింటున్నారన్నారు. దీనివల్ల శరీరంలో కొవ్వు శాతం పెరిగి, గుండెకు, ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు కుషించకపోయి. గుండె, కిడ్నీ సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. ఎక్కువమంది తమ ఆనందాల కోసం గంజాయి, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని ఇది మరింత ప్రమాదకరమన్నారు. ఇటీవల కాలంలో చిన్నపిల్లల్లో సైతం గుండె సంబంధిత జబ్బులు వస్తున్నాయని, అందుకు వంశపారంపర్యం, జన్యుపరమైన లోపాలు ప్రధాన కారణమన్నారు. యుక్త వయసు వారు బయట ఆహారానికి అధికంగా అడాప్ట్ అవుతున్నారని, నూనె పదార్థాలు, జంక్ పదార్థాలు, కొవ్వు పదార్థాలు అధికంగా వినియోగిస్తుండడంతో, వాటి ప్రభావం గుండు పైన ఎక్కువగా చూపుతోందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది లేజినెస్‌కు అలవాటు పడి, శరీర శ్రమకు నోచుకోకపోవడంతో అనేక ఆరోగ్య సమస్యలు ఉత్తమమవుతున్నాయని, అందులో అధికంగా కార్డియాలజి, నెఫ్రాలజీ సమస్యలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఆహారం నియమాలు పాటిస్తూ, జంక్ ఫుడ్డులకు దూరంగా ఉంటూ, నిత్యం శారీరక శ్రమ కల్పించుకుంటూ, రోజు కనీసం గంటపాటు వ్యాయామం చేసుకునేలా తమ దినచర్య ఉండాలన్నారు. బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవాళ్లు మరింత అప్రమత్తతో ఉండాలని సూచించారు. శ్రీ వెంకట సాయి హృదయాలయ హాస్పిటల్‌లో అన్ని రకాల గుండె, ఊపిరితిత్తుల సమస్యలకు అత్యాధునిక పద్ధతిలో, సరికొత్త సాంకేతిక పరికరాలతో, నాణ్యమైన వైద్యాన్ని అందరికీ అందిస్తున్నామన్నారు. సుమారు 30 ఏళ్లకు పైగా గుండె సంబంధిత చికిత్సలో అనుభవం గడించి, అందరికీ న్యాయమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులకు తమ ఆసుపత్రులు సంపాదిస్తే మెరుగైన వైద్యం అందిస్తామని వెల్లడించారు. వివరాలకు 08772253322 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు..

- యాంజియోగ్రామ్.
- యాంజియో ప్లాస్టి.
- పేస్ మేకర్ అమర్చుట.
- ,- బైపాస్ సర్జరీ.
- ఎలక్ట్రో ఫిజియాలజికల్ స్టడీ.
- రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ చికిత్స.
- ఇంటెన్సివ్ కరోనరీ కేర్ యూనిట్(ఐసీసీయూ).
- వెంటి లెటర్ సౌకర్యం.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు,
- ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు రీయంబర్స్మెంట్ సౌకర్యం.
- ఈసీజీ, 2డి ఎకో విత్ కలర్ డాప్లర్.
- పీడియాట్రిక్ టు డి ఎకో.
- టీఎంటి (ట్రెడ్మిల్ టెస్ట్).
- హెూల్టర్ (24 గంటలు గుండె పనితీరు రికార్డు చేయుట).
- పీఎఫ్ టీ(పల్మనరీ ఫంక్షన్ టెస్ట్).
- ఆటో అనలైజర్ తో రక్త పరీక్షలు.
- ఎక్సరే (మొబైల్).
- 24 గంటలు ఫార్మసీ (మందుల షాపు).
- అంబులెన్స్ సౌకర్యం కలదు.
- 24 గంటలు ఎమర్జెన్సీ కేసులు చూడబడును

క్రైం న్యూస్

పేకాట స్థావరాలపై దాడి

ప్రజాశక్తి - వరదయ్యపాలెం : చిన్నపాండూరు, వడ్డిపాళెం వద్ద ఆదివారం శ్రీసిటీ ఎస్ఐ తరుణ్ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రియాంక, సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడు మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 4500 స్వాధీనం చేసుకున్నారు.

రెవెన్యూ స్టాంపుల కొరతతో ఇబ్బందులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలైన నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం, కార్వేటి నగరం, తదితర ప్రాంతాల్లోని పోస్టాఫీసుల్లో రెవిన్యూ స్టాంప్‌లు తీవ్రంగా కొరతకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకుల్లో నగలు తాకట్టు పెట్టడం, రుణాలు తీసుకోవడం వంటి ఆర్థిక లావాదేవీలకు రెవిన్యూ స్టాంప్‌లు అత్యంత అవసరం. అయితే ప్రభుత్వ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పోస్టాఫీసుల్లో స్టాంప్‌లు లభ్యం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ పరిస్థితిలో కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో తమిళనాడు నుంచి స్టాంప్‌లు తెచ్చుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రెవిన్యూ స్టాంప్‌ల సరఫరాను పునరుద్ధరించి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు విమల్

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి విమల్ ఇటీవల నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డి పాలెంలో 16,17, 18 వ తేదీలలో జరిగిన వాలీబాల్ లో రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు ప్రథమ స్థానం గెలుపు పొందాడు. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థి హిమాచల్‌ప్రదేశ్‌లో 5వ తేదీన జరగ బోయే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ విజయానికి కృషి చేసిన వ్యాయామ దర్శకులకు, మ్యాజిక్ బస్సు శ్రీ సిటీలోని మొండ లేజ్ కంపెనీ చెందినవారు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వ్యాయామ దర్శకులు మస్తానయ్య, యస్ హరిబాబు, మేజిక్ బస్సు కోచ్ బుర్ర రాంబాబు మరియు ఇతర ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులకు అభినందించారు.

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: టిడిపి రాష్ట్ర అధ్యక్షులు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు నియామకాల జాబితాను ఆదివారం విడుదల చేశారు. తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాలర్స్ దివాకర్ రెడ్డిని అధిష్టానం ఎంపిక చేశారు. టీడీపీకి ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నాయకుల, కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కి, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

CHANGE OF NAME

I, **MAANGATI RAGHU** (OLD NAME) S/o.MAANGATI JAGANNADHAM, R/o 2-143, Yerramitta, SN Puram Road, Ganga Categing, Tirupati, Tirupati District-517 501, A.P. I Changed my name to **MANGADU RAGHU**. Henceforth, I Will be Known as **MANGADU RAGHU** (NEW NAME)

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) CHITTOOR
O. S. No. 1219 of 2022
Between;
G. Vijaya Kumar ....Plaintiff
And;
S. Hari Babu ..Defendant
NOTICE TO DEFENDANT
To
S. Hari Babu
S/o Subramanyam
D.No.3-19 Khayam H. Wada
Brahmanapattu village and post ,
Renigunta Mandal,
Tirupati District
Sir,
Please take notice that the above case is posted to **29.12..2025**, for your notice and appearance at **10.30 am,** before the above said court. You may appear either in person or through an advocate and file your objection if any, failing which the matter will be decided exparte.
Sd/- **V. ELUMALAI** B.A.LLB.,
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 20-12-2025

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 446 / 2024, O.S.No. 226 / 2015
Chittem Ravindranath & another
...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others
...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENT No.13
R13) P.Syamala, W/o Krishna Reddy, residing at Puduru village, Naidupet Manal, Nellore District (Now Tirupati district)
Please take notice that the petitioners / plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 30.01.2026 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **30.01.2026** at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 30.01.2026
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103,
V.V.PLAZA,R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 447 / 2024, O.S.No. 226 / 2015
Chittem Ravindranath & another
...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others
...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENT No.13
R13) P.Syamala, W/o Krishna Reddy, residing at Puduru village, Naidupet Manal, Nellore District (Now Tirupati district)
Please take notice that the petitioners /plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 30.01.2026 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **30.01.2026** at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 30.01.2026
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103,
V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 448 / 2024, O.S.No. 226 / 2015
Chittem Ravindranath & another
...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others
...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENT No.13
R13) P.Syamala, W/o Krishna Reddy, residing at Puduru village, Naidupet Manal, Nellore District (Now Tirupati district)
Please take notice that the petitioners/plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 30.01.2026 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **30.01.2026** at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 30.01.2026
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103,
V.V.PLAZA, R & R COLONY, TIRUPATI